# వెలుగును మింగే చీకటి

ఇంద్రగంటి జానకీబాల

పెద్దయ్య హోటల్లో జనం కిటకిట లాడుతున్నారు. సాంబడుకి వున్నవి రెండు చేతులైనా, నాలుగు చేతులున్నట్లు అందరికీ అతి వేగంగా అన్నీ అందిస్తున్నాడు.

సరిగ్గా అదే సమయంలో వీరమ్మ హోటల్ లో అడుగు పెట్టింది. సాంబడి కళ్ళల్లో మెర్క్యురీ కాంతి ఒక్క క్షణం తళుక్కుమంది. వాడి మనసు ఒక్కసారి మూల్గింది— 'అమ్మకి కూడా సాంబారు ఇడ్లీ పెడితే బాగుండును' అన్నది ఆ మూలుగు అర్థం.

"ఏంటమ్మా వీరమ్మా పొద్దుటే వచ్చావు" అన్నాడు పెద్దయ్య. వెంటనే వీరమ్మేం మాట్లాడలేదు. బెంచీమీద కూర్చుంది. పెద్దయ్య హడావుడిగా బేరం చూసుకుంటున్నాడు.

'ఎవరి కులమూ, మతము అడగకూడదు. భేదభావాలు చూపించకూడదు' అని ఎలు గెత్తుతున్న ఈ వ్యవస్థ వీరమ్మ పేరు మాత్రం ఎరికల వీరమ్మ అని స్థిరపర చింది.

నలభై ఏళ్ళ వీరమ్మని గురించి ఏవేవో కథలు వున్నమాట నిజమైనా, నిజం ఎవ రికీ తెలీదు. అయినా ఊళ్ళోవాళ్ళు వీర మ్మకి అన్నవస్త్రాలకి లోటులేకుండా ఆదుకుంటూనే వున్నారు. వీరమ్మ ఋణం వుంచుకోకుండా ఊళ్ళో, అందరి నోట్లో నాలుకలా వుంటుంది.

పదహారేళ్ళకే పెళ్ళవడం. ముండ మొయ్యడం కూడా అయిపోయి, కాయ కష్టం చేసుకుంటూ కాలం గడుపుతున్న వీరమ్మమీద మోతుబరి బిడ్డ జులుంచేస్తే, నోరులేని వీరమ్మ తొమ్మిది నెలలూ మోసి సాంబడిని కందని ఊళ్ళో అనుకుంటారు. సాంబడి శుచి, దర్జా చూసినవాళ్ళు అను కుంటారు— "ఈడు గొప్పోళ్ళ యిళ్ళల్లో పుట్టాల్సినవాడు" అని.

పదేళ్ళ సాంబడు నాలుగేళ్ళగా పెద్దయ్య కాఫీ హోటల్ లో పని చేస్తు న్నాడు.

"ఏంటి వీరమ్మా మాటా పలుకూ లేకుండా కూసుండిపోయావు" అంటూ నవ్వాడు పెద్దయ్య.

"నేనోమాట అడిగేందుకొచ్చానయ్యా" అంది నెమ్మదిగా.

"ఏంటి డబ్బులేమైనా కావాలా? ఏమైంది" అన్నాడు పెద్దయ్య.

"ఎంకటాపురంలో బీదపిల్లల ఆస్టలెట్టా రంట. చదువు, తిండి అన్నీ ఆళ్ళే సూస్తా రంట. మన సాంబడిని అక్కడ సేరిపించు దామని వచ్చాను" అందామె.

వీరమ్మకి చదువంటే తెలీదు. హాస్ట లంటే అసలే తెలీదు. కానీ డబ్బు, దస్కం లేని పేదపిల్లలకి అన్నమెట్టి గవర్న మెంటు చదివిస్తుందని వెంకన్నబాబు చెప్ప గానే ఆమె మనసు చుట్టూ ఆశలు అల్లు కున్నాయి. తన ఒక్కగానొక్క కొడుకు చదువుకుని, దర్జాగా గవర్నమెంటు నౌకరీ చేస్తుంటే చూడాలని ఆమె ఉవ్విళ్ళూరటం మొదలు పెట్టింది. "ఏమో! ఆడ్ని సూసి నోళ్ళంతా గొప్పోరింటి బిడ్డంటారు" అని పదే పదే అనుకుని, సాంబడిని పెద్దయ్య హోటల్లోంచి తీసుకెళ్ళి చదువులో పెట్టా లని వచ్చింది


పెద్దయ్య హోటలు చిన్నదైనా ఇడ్లీ, ఉప్మా, దోసె చేస్తాడు. టీ, కాఫీలు ఎప్పుడూ సరఫరా చేస్తాడు. అన్నిటికీ మించి ఆచిన్న పాకని ఎంతో పరిశుభ్రంగా వుంచుతాడు. రెండు వేళలా గ్లాసులూ, ప్లేట్లు సబ్బుతో తోమిస్తాడు. అయితే పెద్దయ్య చిన్న హోటలు అతి శుభ్రంగా వుండటానికి సాంబడే కారణమని ఊరు ఊరంతా అం టారు. వాడు పదేళ్ళ కుర్రాడైనా కడిగిన ముత్యంలా వుంటాడు. ఎప్పుడూ నవ్వుతూ, విసుగనేది లేకుండా వుండే ఆ చిన్నారి ముఖం చూస్తే అక్కడి కొచ్చే వాళ్ళందరికీ ఎంతో ఇష్టం.

పెద్దయ్య ఒక్క క్షణం ఏమీ సమా ధానంచెప్పలేకపోయాడు సాంబడిగుండెల్లో ఆనందం వెల్లువలా పొంగింది వాడి కళ్ళల్లో ఎన్నో దృశ్యాలు చరచరా కదిలి పోయాయి

నీలం లాగూ, తెల్ల షర్టూ వేసుకుని, భుజాన బరువైన పుస్తకాల సంచీ మోసు కుంటూ గేదెల సీతమ్మ కొడుకులా తను స్కూలు కెళ్ళి పోతున్నట్లు-పెద్ద ఆట స్థలంలో బంతాట అందరికంటే గొప్పగా తనే ఆడుతున్నట్లు, పంతులుగారు ఏ ప్రశ్న అడిగినా తనే జవాబు చెప్తున్నట్లు, ఆయన తననే మెచ్చుకునేట్టు చేస్తున్నట్లు—

ఒకటేమిటి ఎన్నో రంగురంగులకలలు. పెద్దయ్య అంత చెడ్డ వాడేం కాదుగాని, సాంబడు వెళ్ళిపోతే తనకలాంటి కుర్రాడు దొరకడు అనే బాధలో క్షణం విలవిల్లాడాడు. తన వ్యాపారం కాస్త కుంటుపడుతుందేమో నని బాధ కూడా పడ్డాడు. అయినా సాంబ డిని కష్టపడి చదివించుకుంటానంటే కాదని తనెలా అనగలడు? అందుకే మరేమీ మాట్లాడలేదు.

వీరమ్మే కాస్సేపు పెద్దయ్య మంచితనం గురించి చెప్పుకుంది. సాంబడిని కన్న బిడ్డలా కాపాడుతున్నాడని పొగిడింది. పెద్దయ్య దగ్గర నుండి డబ్బులు తీసుకుని సాంబడి మూటా ముల్లే కట్టి ఒంటి గంటకి యిల్లు చేరింది. ఎన్నో నీతులు, మరెన్నో



కష్టసుఖాలు సాంబడికి చెప్పింది. "నువ్వు సదువుకుని మంచి నౌకరీ సంపాదించి గౌరవంగా బతకాలి" అంటూ ఏవేవో చెప్పింది. అన్నిటికీ సాంబడు తలాడించాడు.

ఆ సాయంత్రం వెంకటాపురం బయలు దేరిందివీరమ్మ, సాంబడిని వెంటబెట్టుకొని. వాడి బట్టలు, ఒక సత్తు పళ్ళెం, ఒక సత్తు గ్లాసు తీసుకుని అటువైపు వెళ్ళే ఒకే ఒక బస్సు అపుడే వెళ్ళిపోయిందంటే ఇద్దరూ నడక మొదలుపెట్టారు. నాలుగు మైళ్ళు ఎంతలోకెళ్తాంలే అని ఇద్దరూ వేగంగా అడుగులు వేశారు, నిరాశనుండి ఆశవైపు. చీకటిలోంచి వెలుగువైపు. అక్షరాస్యతవైపు అభివృద్ధివైపు

వారి నా క్షణం దారిద్ర్యపు పొలిమేర దాటుతున్న భావన చుట్టేసింది.

*  *  *

మరిడమ్మ ఆ పెద్ద ఇంటి ముందున్న ఖాళీ సలంలో నులక మంచం వేసుకుని ఆకాశంలోకి చూస్తోంది. ఆమెకి ఆలోచించే కొద్దీ ఆశ్చర్యంగా వుంది. తన బతుకిలా ఒక్క క్షణంలో సినిమాలోలా మారుతుం దని తను అనుకోలేదు.

ఈ రోజు ఇంత పెద్ద హాస్టలుకి తను అధికారిణి. తను జాగ్రత్తగా చేసుకుంటే కొద్దికాలంలోనే ఎంతో డబ్బు నిలవేసుకో వచ్చు. ఒక ఎకరా పొలం కొనుక్కో వచ్చు. రెండు గేదెల పాడి చేయొచ్చు. పదికోళ్ళని పెంచి, ఇంతకీ మరింత డబ్బులు పెరిగినప్పుడు తనూ దర్జాగా బట్టలు కొనుక్కోవచ్చు. నగలు చేయించుకో వచ్చు— ఆమె ఊహలు ఒక్కొక్క మెట్టూ పైకి ఎక్కుతూనే వున్నాయి.

మరిడమ్మ కుటుంబం తరతరాలుగా దారిద్ర్యంలో క్రుంగిపోయిన కుటుంబమే. ఆమె బుద్ధెరిగినాక చాలా తక్కువ సార్లు కడుపునిండా తిండి తింది, విశ్రాంతిగా పడుకుంది.

అందుకే ఇప్పుడామె ఊహలు కళ్ళాలు తెగిన గుర్రాల్లా పరుగులు పెడుతున్నాయి.

ఎలాగైనా నాలుగురాళ్ళు సంపాదించి

తనూ ధనికురాలనిపించుకోవాలి. అవకాశం వచ్చింది అది జార విడుచుకోకూడదని ఆమె మనసులో పదే పదే అనుకుంది.

మరిడమ్మ ప్యాసయింది తొమ్మిదయినా అనుకోని అదృష్టం ఆమెని వరించింది. వెనుకబడిన వర్గాలవారికి అభివృద్ధి పథకాలు రూపొందించటం. ఈ చిన్న పిల్లల హాస్టలు-అందులో మరిడమ్మ వార్డను. జి. వెంకటనాయుడుగారిచ్చిన ఆ పెద్ద పురాతన భవంతిలో హాస్టలు పెట్టారు.

చుట్టు పక్కల పల్లెటూర్లనుండి చింకి పాత చిన్నారులందరూ చదువుకునేందుకు వచ్చి చేరారు. ఇద్దరు వంటవాళ్ళు. ఇద్దరు సహాయకులు. ఒక పాచి పనిమనిషి.

ఇంతమందికి మహారాణి మరిడమ్మ.

గేటు చప్పుడైతే పక్కకి వొత్తిగిలి చూసింది. వీరమ్మ. పక్కన సాంబడు. వాడిచేతిలో చిన్న ట్రంకుపెట్టె.

మూడురోజుల క్రితం వెంకన్నబాబు తీసుకొచ్చి పరిచయం చేసిన వీరమ్మని వెంటనే గుర్తించింది మరిడమ్మ.

తీవిగా వీరమ్మతో మాట్లాడి సాంబడిని చేర్చుకుని ఆమెను సాగనంపింది.

మిగిలిన పిల్లలున్న పెద్ద హాల్లోకి అడుగుపెట్టి బెదిరిపోయాడు సాంబడు. అప్పటికే కొందరు నిద్రపోతున్నారు. కొందరు పలకలు పుచ్చుకుని అ. ఆలు దిద్దుకుంటున్నారు. అందరికంటే పెద్దగా పొడుగ్గా వున్న ఒకతను ఏవో సినిమా కబుర్లు చెప్తున్నాడు. అతని చుట్టూచేరి కొందరు అమాయకంగా నోళ్ళు తెరిచి వింటున్నారు కథ. సాంబడు అతని పేరు జయరాజని తర్వాత తెలుసుకున్నాడు.

వచ్చేప్పుడు యింట్లో తిన్న అన్నం అరిగిపోయింది. సన్నగా ఆకలి మొదలైంది. అక్కడే వున్న కుండలోంచి నీళ్ళు తీసుకుని రెండు గ్లాసులు తాగి విశ్శబ్దంగా ఒక పక్కన వొరిగాడు సాంబడు. అతన్ని వంటరితనం విపరీతంగా భయపెట్టింది. కళ్ళు గట్టిగా మూసుకున్నాడు. ఒక్కసారి పరుగెట్టుకునిపోయి పెద్దయ్య హోటల్లో వాలుదామనిపించింది.

'బుద్దీ! బుద్దీ' అంటూ అమ్మ కంచంలో అన్నం పెట్టడం గుర్తుకొచ్చింది.

అంతలోనే తమాయించుకున్నాడు. తల్లి చెప్పిన మాటలన్నీ నెమరేసుకున్నాడు. పెద్దగా చదువుకోవాలనీ మరీ గట్టిగా అనుకున్నాడు.

కళ్ళు మూసుకుని పడుకున్నాడు. చాలా దూరం నడిచి రావడం వల్ల సాంబడికి త్వరగానే నిద్ర పట్టేసింది.

## ఆర్తి

న్యాయం నగ్నంగా
కరాళ నృత్యం చేస్తూ
ఆర్తనాదాలు పెడుతోంది!!
ధైర్యంగా ముందుకొచ్చి-
బట్టకట్టి అవినీతి
రక్కసి నుండి రక్షించే
చైతన్యవంతుడి కోసం !

—భాజా




మళ్ళీ మెలకువ వచ్చేసరికి తెల్లవారింది. కళ్ళు తెరచి చూస్తే అయోమయంగా అనిపించింది-బద్దకం ఎరుగని సాంబడికి వెంటనే చెయ్యడానికేమీ పని దొరకలేదు.

నకనకలాడే ఆకలితో ఎదురు చూస్తున్నాడు సాంబడు కూటి కోసం.

ముప్పయి మంది పిల్లలకి నాలుగుశేర్లు బియ్యం లెక్కలోకి రాయించి రెండు శేర్లు వండించింది మరిడమ్మ. రెండు కిలోల వంకాయలు. అర్ధ శేరు పప్పులో అర కిలో ఉల్లిపాయలతో పులుసు. మెత్తగా వండిన అన్నం కొబ్బరి చిప్పతో కొలిచి ఒక్కొక్కరి కంచంలో వేసి అందులో రెండు గరిటెలు పల్చటి పులుసు పోస్తే అది తిని. తీరని ఆకలిని మంచినీళ్ళతో పూడ్చి అందరూ అమాయకంగా పుస్తకాలు పుచ్చుకుని స్కూలుకి బయలుదేరారు.

సాంబడికి ఎక్కడలేని ఏడుపు వచ్చింది. ఆకలి తీరలేదు అసలే రాత్రి సరిగ్గా అన్నం తినలేదు మాట్లాడే ధైర్యం లేదు. వాడు కాస్త వయసు తెలిసినప్పటి నుంచి ఆకలంటూ ఎరగడు. పెద్దయ్య హోటల్లో చేరాక వాడి జానెడు పొట్ట పగిలిపోయేలా పెద్దయ్య తిండి పెట్టేవాడు. సాంబడు రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసేవాడు.

స్కూల్లో సాంబడి పేరు చేర్చారు.

సాంబడికి ఆనందంగా లేదు. ఆకలిగా వుంది. కళ్ళముందు ఇడ్లీలు. దోసెలు కదులుతున్నాయి. అ.ఆ అనమంటే మనసు 'అన్నమో రామచంద్రా' అంటోంది.

ఆ రోజు రాత్రి కూడా మళ్ళీ కొబ్బరి చిప్ప భోజనం అందరికీ వంచారు. పొద్దుట పులుసులో నీళ్ళు కలిపినట్టుగా అది చప్పగా వుంది.

సాంబడు నిరాశగా అన్నం కలుపుకుని ఒక్కొక్క ముద్ద తింటున్నాడు. అది తినేస్తే అయిపోతుందనే భయంతో దాన్నే నెమ్మదిగా. ఆశగా. ఆకలిగా తింటున్నాడు.

అప్పుడే అక్కడికొచ్చిన మరిడమ్మ సాంబడ్ని చూసింది.


"ఏంటిరా నిద్రమొగవోడా! తిను తిను. కప్పులు కడగడం కాదు రాత్రి తొమ్మిదింటి దాకా సదవాలి" అంటూ బెత్తం ఝళిపిస్తూ పక్క కుర్రాడివైపు వెళ్ళిపోయింది.

సాంబడి చిన్నారి మనసు చితికిపోయింది. తనిన్నాళ్ళు కడిగిన కప్పులమీద. తోమిన ప్లేట్లమీద. తుడిచిన దొడ్డిమీద. నీళ్ళు జల్లే బక్కెట్టుమీద అన్నిటి మీద వాడిమనసులో బెంగ. పెద్ద తుఫానులా! అక్కడున్నప్పుడు తనెంతో ఆనందంగా వున్నాననీ. ఇక్కడలా లేదని అతనికి తెలిసీ తెలియక తెలు

# కొలతువాటుని కథ

ఆనందం పట్టలేక పోతున్నాడు ఆనంద్.

ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కినట్టు ఫీలయ్యాడు. బాంక్ టెస్ట్‌లో పాస్ అయ్యేసరికి వచ్చింది యింటర్వ్యూ. ఆనంద్‌కి కాస్తంత సెంటిమెంట్ ఎక్కువ. ఎవరైనా తుమ్మినా. పిల్లి ఎదురొచ్చినా ఆ పని జరగదని వెనక్కి వచ్చేస్తాడు. ఆ రోజు బయలుదేరాడు ఇంటర్వ్యూకి. ఎదురు రమ్మన్నాడు తల్లిని. అలాగే కొంచెం దూరం వెళ్ళగానే ఎదురయింది తోక వూపుకుంటూ శునకరాజం. ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి ఆనంద్‌కి. జాబ్ వస్తుందో రాదోనని డౌట్ వచ్చేసింది. సరిగ్గా అప్పుడే ఎదురయ్యారు శాస్త్రులుగారు. మెరుపు లాంటిది కాకపోయినా మామూలు ఆలోచన వచ్చింది. ఆయన దగ్గరికి రాగానే. "నమస్తే శాస్త్రులుగారు" పలకరించాడు ఆనంద్.



## సెంటిమెంట్

"నమస్కారం! ప్రయాణం అయినట్టున్నారు-ఏమిటి విశేషం...." అడిగాడాయన చొరవగా.

"బ్యాంక్ యింటర్వ్యూ వచ్చింది వెడుతున్నా...."

"శుభం....నీకు ఉద్యోగం రావాలని దీవిస్తున్నా...వెళ్ళిరా..." దీవించారు శాస్త్రిలుగారు....

"చిన్న సందేహం...." వెలిబుచ్చాడు ఆనంద్....

"తక్షణమే అడుగు...."

"ఎదురొచ్చిన కుక్క ఎడమ వైపుగా వెడితేమంచిదా కుడివైపుగా వెడితేమంచిదా" అడిగాడు ఆనంద్.

"ఏ వైపు వెళ్ళినా కుక్కరవకుండా వెడితే మంచిదే...." నవ్వుతూ సెలవిచ్చారు శాస్త్రిలుగారు.... ఆ ధైర్యంతో వెళ్ళిన ఆనంద్‌కి వచ్చింది జాబ్:

[శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి క్షమాపణలతో....]

—పోరంకి హేమా ప్రభాకర్

స్తూంది.

మరిడమ్మలో ధనార్జనమీద ఆశ కూడా రోజురోజుకీ పెనుభూతంలో పెరుగుతూనే వుంది. ఖర్చు రాసిన దాంట్లోంచి నాలుగవ వంతు మాత్రం ఖర్చుచేసి మిగిలినది కూడబెట్టడం ఆమెకి ఊపిరిలో ఊపిరై పోయింది.

జయరాజు పెత్తనం అక్కడ మరీ ఎక్కువ. అయిదడుగుల పొడుగున్నవాడు చదివేది అయిదో క్లాసు. రాజు. మరిడమ్మ కుడిభుజం లాంటివాడు. పిల్లల మంచిచెడ్డలు వాడే చూస్తాడు. వాడే గూఢచారిలా పనిచేసి అన్నీ మరిడమ్మకు చెప్తాడు. వాడెంత చెప్తే అంత. తప్పులుచేసిన వాళ్ళకి సరిగ్గా. చదవని వారికి. ఎదిరించి సమాధానం చెప్పిన వారికి రాజు తనే శిక్ష విధిస్తాడు.

ఒక్కొక్కరోజు ఒక్కొక్కరికి కర్రీ సఫర్ అంటాడు. అంటే ఆ రోజు ఆ ఫలానా కుర్రాడికి కూర వెయ్యరు. అలాగే పులుసు సఫర్_మజ్జిగ సఫర్ అంటూ అటు ఇంగ్లీషూ. తెలుగు కాకుండా వాడు వాగే వాగుడికి అక్కడ ఎంతో విలువ. ఆ శిక్షలన్నీ మరిడమ్మ అమలు జరుపుతుంది. ఒక్కొక్కరోజు అందరికీ చివ్వల అన్నం పెట్టాక. ఎవరైనా ఒక రిద్దరూ మిగిలిపోతే మళ్ళీ అందరి దగ్గరా ఒక్కొక్క ముద్దతీసి ఆ మిగిలిన వాళ్ళకి సద్దడం కూడా కద్దు. అందుకే కంచంలో అన్నం పడినాక గానీ పిల్లలకి పూర్తి ఆనందం కలగదు. కూర్చుని పులుసువేసి. వారు తినడానికి అనుజ్ఞ యిచ్చాక అందరూ అరక్షణంలో కంచాలు నాకేస్తారు.

సాంబడికి మూడురోజులుగా అన్నం సరిపోవడం లేదు నీరసంగా జ్వరమొచ్చినట్లుంది. ఆ రోజు మరో ముగ్గురువచ్చి చేరారు. అప్పటికే అన్నం వండటం అయిపోయింది. అందరికీ తెలుసు తమ అన్నం లోంచే వాళ్ళకి భాగమివ్వాలని. అందుకే సాంబడు కంచంలో అన్నంపడగానే పక్కకి తప్పుకున్నాడు. మధ్యాహ్నం వంటగదిలోంచి సంపాదించిన రెండు పచ్చిమిరపకాయలు నంజుకుంటూ గొడ్డన్నం మెక్కుతుండగా రాజు పట్టుకున్నాడు.

ఫలితం.

ఒక మొట్టికాయ_ తలవాచే చీవాట్లు.

"అంత ఆకలితో సచ్చిపోతున్నావా! ఒరే రాజూ రేపు వీడికి కర్రీసఫర్" అంది మరిడమ్మ.

సాంబడి కళ్ళల్లో నీళ్ళు దిగమింగుకున్నాడు.

ఆ మర్నాడు కూర లేకుండా సంకటి లాంటి అన్నం మింగలేకపోయాడు. వారం తిరిగేసరికి సాంబడి పేగులు బయటపడ్డాయి. కళ్ళు గుంటలు పడ్డాయి.

చదువులో ఏ మాత్రం ముందుకెళ్ళలేకపోయాడు. వారం రోజుల్లో వాడికి అ, ఆలు మాత్రం అతి కష్టం మీద వచ్చాయి.

అంతేకాక వాడి దురదృష్ట మేమిటోగాని రాజుకి సాంబడ్ని చూస్తే వొళ్ళు మంట. అందుకే లేనిపోనివన్నీ చెప్పేవాడు వాడికి రోజూ ఏదో ఒక సఫర్ అయ్యేది

వాడికి జీవితం పెద్ద సఫరింగ్ అయిపోయింది. ఆ రోజు ఆదివారం. పొద్దున్నే పీరమ్మొచ్చి కొడుకుని చూసింది. సాంబడు తల్లిని వాటేసుకుని నిశ్శబ్దంగా ఏడ్చాడు. వాడి కన్నీళ్ళు చూసి ఆమె కరిగింది గానీ. పిల్లాడు బెంగపెట్టుకున్నాడని సరిపెట్టుకుని. దగ్గర కూర్చోబెట్టుకుని మరికొన్ని ఆశలు నూరిపోసి వెళ్ళిపోయింది. ఈసారి తల్లి వెళ్ళిపోతుంటే తను ఎడారిలో వున్నట్లు దాహంతో గొంతు పిడచకట్టుకుపోయినట్లు కళ్ళు పొడుచుకున్నా కనుపించని కారు చీకట్లో తనున్నట్లు వాడు విలవిల్లాడి పోయాడు.

పదేళ్ళ లేత మనసు మొదటిసారిగా. చాలా తీవ్రంగా ఆలోచించటం మొదలు పెట్టింది.

ఆరోజు పొద్దుటనుంచీ హాస్టలంతా హడావుడిగా వుంది. ఎక్కడెక్కడి దుమ్మూ ధూళీతీసి పారేశారు వంటలుకూడా పెద్ద ఎత్తున చేశారు. పిల్లల్ని ప్రత్యేకశ్రద్ధ తీసుకుని శుభ్రంగా వుంచారు. సాంబడికిదేమి అర్థం కాలేదు. వాడికి స్కూల్లో ఇచ్చిన నాలుగు పంక్తుల పాఠం కంఠతా రాలేదు. దానితో కుస్తీ పడుతున్నాడు. వాడి మనసులో చదువుకుందాము అనే కోరిక ఎప్పుడో వాడి రేకలు రాల్చేసింది. ఏమీ చెయ్యలేని వాడు మౌనంగా అక్కడే వుండిపోయాడు. అయినా అప్పుడప్పుడు మనసు మొరాయిస్తూనే వుంది.

ఆరోజు తనిఖీ చేయడానికి పెద్దలు చాలామంది వచ్చారు. వారందరిని సంతృప్తి పరిచింది మరిడమ్మ. వారందరి ముందూ పిల్లలకి కడుపునిండుగా అన్నం పెట్టి వారి మెప్పుపొందింది.

కాస్త జ్ఞానం తెలిసిన పిల్లలు ఇది గ్రహించకపోలేదు. అయినా ఎవ్వరూ నోరెత్తలేదు. నోరెత్తితే నోటిదగ్గర కూడు పోతుందని వారికి తెలుసు.

వెళ్ళబోయే ముందు ఆ వచ్చిన పెద్ద మనుషుల్లో ఒకాయన పిల్లల్ని పలకరించి ప్రశ్నలు వేశాడు.

"ఇక్కడ మీకు బాగుంటోందా?"

"చాలా బాగా ఉందండి" మొదట రాజు సమాధానం

"చదువుకోటానికి అన్ని హంగులూ ఉన్నాయిగా?"

"ఆ . ఉన్నాయండి." రాజు తోటివా డొకడు చెప్పాడు.

"తిండి బాగుందిగా?"

ఈ ప్రశ్నకి జవాబు చెప్పాల్సిన కుర్రాడి కంటే ముందుగా "రోజూ యిలా గుండదండి. ఇలా వుంటే మా కడుపు నిండుతుంది." అన్నాడు సాంబడు. అంతే కలకలం బయలుదేరింది. మరిదమ్మ సర్ది చెప్పింది.

"ఇలాగే వుంటదండి.వాడు కాస్త తిండి పోతు ముగతావాళ్ళని అడగండి" అంది.

ఇద్దరు. ముగ్గురు అరిచారు. ఇలాగే వుంటుందనీ తమకిసరిపోతుందనీ సాంబడు వాళ్ళకేసి నిస్సహాయంగా చూశాడు. వాళ్ళంతా దొంగతనంగా అందినది తినేసే రకం. వచ్చిన వాళ్ళు వెళ్ళిపోయాక రాజు సాంబడిని చితక్కొట్టాడు.

"మంచిగా ఉండకపోతే మక్కెలిరగ తంతా"నని మరిదమ్మ చివరిగావార్నింగిచ్చి వెళ్ళిపోయింది. సాంబడు ఏడుస్తూ పడుకు న్నాడు వాడికారాత్రికి మొత్తం మీల్స్ సఫర్. అంటే వాడికి అన్నంలేదు.

రాత్రి అందరూ నిద్రపోయారు.ఎంతో సేపు ఏడ్చిఏడ్చి పడుకున్నా సాంబడికి పూర్తిగా నిద్రపట్టలేదు. లేచి ఒక నిర్ణయా నికి వచ్చాడు. తనకి సంబంధించిన వస్తువులు తీసుకుందామనే ధ్యాస కూడా లేకుండా గేటుదాటి బయటకొచ్చేశాడు. ఒకే ఒక్క పరుగు అందుకున్నాడు. ఒళ్ళంతా నొప్పులుగా వుంది. అయినా సాంబడు లెక్క చెయ్యలేదు. నాలుగుమైళ్ళు పరుగెట్టలేక పోతానా అని. ఆనాటి నడక ఆశవైపు. వెలుగువైపు. అక్షరాస్యత వైపు అనుకొని బయలుదేరితే. ఈనాటి ఈ పరుగు జీవితం వైపు. మానవత్వం వైపు. నకనకలాడే కడుపుకి నాలుగు మెతుకుల వైపు- సాంబడు పరుగు పెడుతూనే ఉన్నాడు.

* * *

ప్రభుత్వం దొడ్డ మనసుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా వాటిని నిర్వహించే వారి వ్యక్తిగత సంస్కారం మీదే వాటి అభివృద్ధి ఆధారపడివుంటుంది. తన జాతి వారి జీవితాలనే నిచ్చెన చేసుకుని పైకి ఎక్కిపోయే మరిదమ్మలు ఎంతమందో. ఇదేమీ ఆలోచించే శక్తి వీరమ్మకు లేదు. అందుకే—

"ఎందుకో ఈ సచ్చినోడికి సదువు వంటబట్టలేదు" అనుకునేది అప్పుడప్పుడు.

మరిదమ్మ మరి నాలుగేళ్ళలో నాలుగెకరాల పొలం చెక్క కొనుక్కొని ఆశగా అభివృద్ధివైపు అడుగులు వాస్తూనే వుంది.

## వింత బాణము

బాల :

జగములందెవ్వరి
బాణమైన
తగిలి
ఒకదాని రెండుగా
తాను చేయు !
ఇద్ది
ఆ మన్మథుని
బాణ మెంతో వింతగాదె !
తగిలి
రెండింటి నొక్కటిగ
చేయు !!

—విశ్వనాథ పావనిశాస్త్రి


# నూతన యవ్వనం పొందండి

సంతాన వంతులు కండి!
చర్మవ్యాధులనుండి విముక్తులు కండి!



దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత. దాంపత్య సుఖము లేకపోవుట. ఉబ్బసము మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వార చికిత్సకలదు.

క్యాంపులు : * ప్రతి ఆదివారం భీమవరం — షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9గంటలనుండి సాయంత్రం6-30గంటలవరకు.
* ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి- హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్. గుడివాడ—521 301
ఫోన్స్ :ఆఫీసు : 522 నివాసం : 540



**B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc. (MATHS) B.Ed. FINAL MAY '85**

**OSMANIA UNIVERSITY :** B.A., B.com., final for INTER/ PUC/ H.S.C. Exam Nov. 85. M.A., M.com., M.Sc., (Maths) for graduates. Last date 25–3–85.

**MAITHILI UNIVERSITY :** above 20/25 years can appear B.A., B.com., B.Sc., M.A., M.com., without basic qualification. Exam May '85. Madurai Centre. Last date 31–03–85.

**COMMERCIAL UNIVERSITY:** above 25/35 years can appear B.com/ M.com. without basic qualification. Exam May '85. Madras Centre. Prospectus Rs. 5/– By M.O./ I.P.O.

# KANCHI EDUCATIONAL INSTITUTE

7, Sardar Patel Road, Adyar, MADRAS-600 020 Phone : 417954